ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 28 | మే | 2025 | పేజీలు: 6



6

## టీబీ ముక్త్ భారత్ అభియాన్

లైన్ డిపార్ట్‌మెంట్ వల్లతో సమావేశం.. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

# ధాన్యం సేకరణలో అగ్రగామిగా నిజామాబాద్ జిల్లా

అభినందించిన ముఖ్యమంత్రి, మంత్రులు

రికార్డు స్థాయిలో 8.19 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

100535 మంది రైతులకు రూ. 1786.13 కోట్ల బిల్లుల చెల్లింపులు

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి



2

## ఏజెన్సీ వాసుల సంక్షేమ సారథి ఎన్టీఆర్!

మే 28: ఎన్టీ ఆర్ జయంతి

తెలుగుదేశం పార్టీ రూపకర్త

గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత

రామారెడ్డి , మే 27 (ప్రజా జ్యోతి) ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రభుత్వ ఉత్తర్వు (03/2000ను 2020, ఏప్రిల్ 22న సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో ఏజెన్సీలో జీవిస్తున్న ఇరు రాష్ట్రాల ఆదివాసీలు ఆందోళన

..మిగతా 6లో



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

## ఘనంగా నిర్వహించాలి


జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

2



# ధాన్యం సేకరణలో అగ్రగామిగా నిజామాబాద్ జిల్లా

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, మే 27 :** యాసంగి-2025 సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలువడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణ, ఖరీఫ్ సాగుకు సన్నద్ధత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. యాసంగి సీజన్ ధాన్యం సేకరణ అంశంపై చర్చిస్తూ, నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 8.19 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ పూర్తి చేయడం పట్ల కలెక్టర్ ను, సంబంధిత అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ధాన్యాన్ని సైతం పూర్తి స్థాయిలో సేకరించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని, ఎవరైనా మిల్లర్లు, దళారులు రైతులను నష్టపరిచేవిధంగా వ్యవహరిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించినందున, తదనుగుణంగా ఖరీఫ్ సీజన్ కు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై అవసరమైతే పీ.డీ యాక్టును అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా



ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.

మండల స్థాయిలో తహసీల్దార్లు, మైనింగ్, కార్మిక శాఖ తదితర అధికారులతో కూడిన ధరల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసి, మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించేలా చూడాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఉచిత ఇసుక కూపన్లు అందించాలని సూచించారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి విరివిగా రుణాలు అందించాలన్నారు. అదేవిధంగా వచ్చే జూన్ 03 నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రులు ఈ నెల 28, 29 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి పై అంశాల అమలును పరిశీలన జరపాలని, వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను అందించాలని సీ.ఎం సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో ధాన్యం సేకరణపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లాలో గత ఏడాది రబీ సీజన్ లో ఇదే సమయానికి 4.34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించగా, ఈ ఏడాది రికార్డు స్థాయిలో 8.19 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిపి నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ రబీ సీజన్ లో ఇప్పటికే 3.85 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయని వివరించారు. 700 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేపట్టామని, కొనుగోళ్లు పూర్తయిన నేపథ్యంలో 625 కేంద్రాలను మూసివేశామని, 75 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చివరి దశలో ఉందని తెలిపారు. సేకరించిన వరి ధాన్యంలో సింహభాగం సన్న రకం ధాన్యం 7.26 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, దొడ్డు రకం ధాన్యం 93.24 వేల మెట్రిక్ టన్నులు మాత్రమేనని వివరించారు. సేకరించిన ధాన్యానికి సంబంధించి 100535 మంది రైతులకు వారి ఖాతాలలో రూ. 1786.13 కోట్ల బిల్లుల చెల్లింపులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి)** కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 2 న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఇందిరాగాంధీ ఆడిటోరియం లో నిర్వహించాలని, జిల్లాలో ప్రభుత్వ శాఖలు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్య అతిథి సందేశం సిద్ధం చేయాలని తెలిపారు. అమరవీరుల స్థూపం ను శుభ్రపరచి ముస్తాబు చేయాలని తెలిపారు. డయాస్, టెంట్లు, విద్యుత్, కుర్చీలు, మైక్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే సంక్షేమ శాఖల అబివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముఖ్య అతిథి సందేశం తయారు చేయడానికి శాఖల నుండి నోట్స్ సి.పి. ఒ. కు పంపించాలని , విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు తెలిపే విధంగా శకటాల ప్రదర్శన, స్టాల్ ల ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యులు, ప్రముఖులు, ఆడియన్స్, మీడియా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, ఆర్డీఓ వీణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సి.పి నిజామాబాద్ ఉత్తర్వుల మేరకు ఏసీబీ ఆర్మూర్ ఆధ్వర్యంలో

## రోడ్డు భద్రత సైబర్ క్రైమ్ గురించి అవగాహన

**బాల్కొండ ఆర్ సి మే 27 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో సి.పి నిజామాబాద్ ఉత్తర్వుల మేరకు ఏసీబీ ఆర్మూర్ ఆధ్వర్యంలో సీఐ భీంగల్, సిఐ ఆర్మూర్, సిఐ ఆర్మూర్ రూరల్, మరియు ఎస్సై భీంగల్ మరియు సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసి భీంగల్ లోని బాపూజీ నగర్ నందు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినారు. ఇట్టి ప్రోగ్రాం నందు %ూజూ% ఆర్మూర్ పలు సూచనలు చేసినారు రోడ్ సేఫ్టీ గురించి ఏసిపి మాట్లాడుతూ హెల్మెట్ వాడడంపై ఉన్న ప్రయోజనాలు భద్రత మరియు వాహనంకు సంబంధించిన లైసెన్సు ఇన్సూరెన్స్ పర్మిట్లు అన్ని సమకూర్చుకొని వాటికి సంబంధించిన ప్రత్యేకతలు ఉపయోగాలు తెలుపుతూ యాక్సిడెంట్ అయిన మొదటి గంటలో గోల్డెన్ అవర్ కి సంబంధించిన ప్రయోజనాలు తెలిపినాడు సైబర్ క్రైమ్ గురించి తెలుపుతూ సైబర్ క్రైమ్ ఏదైనా జరిగినప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి నేరానికి జరిగిన ముఖ్యమైన విషయాలు వాటి నెంబర్ నందు నమోదు చేసుకోగలరని మరియు ఎటువంటి ఆన్లైన్ ఫ్రాడ్ గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చిన్నపిల్లలకు ఫోన్లు ఇవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల గురించి మాట్లాడుతూ ఎవరైనా పిల్లలు డ్రగ్స్ కు బానిస అయినట్లయితే వారి యొక్క తల్లిదండ్రులు గోప్యంగా వారిని తీసుకువచ్చి సంబంధిత పోలీస్ అధికారికి తెలియజేసినట్లయితే అట్టి డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆరా తీసి డ్రగ్స్ సప్లై చేసే వ్యక్తులను పట్టుకొని డ్రగ్స్ నిర్మూలనకు గాను తోడ్పడుతాయని



తెలియజేసినారు ప్రజల యొక్క భద్రతలో భాగంగా సంబంధిత కాలనీలలో ఎవరైనా అనుమానితులు కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే వారి యొక్క పూర్తి వివరాలు లేదంటే వాటి వ్యక్తులకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచాం ఇవ్వగలరని కోరుతూ అదేవిధంగా ఇంటి యజమానులు ఎవరైతే కొత్త వ్యక్తులకు వారి ఇంట్లో గదులు కిరాయికి ఇచ్చేవారు ఎవరైతే వ్యక్తులు ఉంటున్నారో వారి యొక్క ఆధార్ కార్డులు సంబంధిత గుర్తింపు కార్డులు పూర్తి వివరాలు నమోదు చేసుకున్న తర్వాతే కిరాయిలకు ఇవ్వగలరని తెలిపినారు దొంగతనాలు జరగకుండా సంబంధిత కాలనీలో సీసీ కెమెరాలు ప్రతి ఇంటికి ఒకటి లేదా రెండు సీసీ కెమెరాలు మంజూరు చేసుకోవాల్సిందిగా మరియు కాలనీలో మెయిన్ కూడలిల్లా వద్ద సీసీ కెమెరాలు ఇంస్టాల్ చేసుకోవాల్సిందిగా కోరినారు ఇట్టి కార్యక్రమం నందు 50 నుంచి 100 మంది ప్రజలు హాజరైనారు

## నిజాంసాగర్ ప్రాజెక్టు భూములు పరిరక్షించాలి

### అఖిలపక్ష మహాధర్నా

### భూములను రక్షించాలంటూ ఎమ్మార్వో కు వినతి పత్రం

**నిజాంసాగర్ మే 27 ప్రజా జ్యోతి:** నిజాంసాగర్ ప్రాజెక్ట్ భూములను కాపాడాలని మంగళవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో అఖిలపక్ష ధర్నా నిర్వహించారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ భూములను ఇతర నియోజకవర్గాలకు కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు సంబంధించి అచ్చంపేట శివారులో 680 ఎకరాల భూమి ఉందన్నారు. ప్రస్తుతం అందులో జవహర్ నవోదయ విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్, పల్లె ప్రకృతి వనం, నర్సరీలు కొనసాగుతున్నాయన్నారు. కావున మండల ప్రజల దయవుంచి భూమిని ఇతర మిగిలి ఉన్న భూమిని సైతం జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ బిక్షపతికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ ఛైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్, మహమ్మద్నగర్ మండలాల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ దుర్గారెడ్డితో పాటు కాంగ్రెస్ , బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ ఛైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన పూడిక తొలగింపు పనులు

### క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే.. వర్షపు జలాలు నిలువ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం



**నిజామాబాద్ అర్బన్, (ప్రజాజ్యోతి, మే 27 :** జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు ,, ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సుడా చైర్మన్ కేశ వేణు తదితరులతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. బైపాస్ రోడ్డులోని ఉర్దూ మీడియం స్కూల్ సమీపంలోని డ్రైనేజీని, నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, బోధన్ రోడ్ లోని రిలయన్స్ పెట్రోల్ బ్యాంకు సమీపంలో గల మురుగు కాల్వను, రాజరాజేంద్ర చౌరస్తా నుండి పి.ఎఫ్ కార్యాలయం వరకు గల డ్రైనేజీని, సాయినగర్ రోడ్-నెంబర్ 1 లో గల మురుగు కాల్వను, తీన్ కమాన్ నుండి ఐ.డి.ఓ.సి వరకు గల డ్రైనేజీ, వినాయకనగర్ లోని బస్వా గార్డెన్ సమీపంలో గల మురుగు కాల్వను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా నిర్మించదల్చిన మురుగు కాల్వల ప్రతిపాదిత స్థలాలను సందర్శించి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. పలుచోట్ల డ్రైనేజీలను ఆక్రమించుకుని నిర్మాణాలు కలిగి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలోని ఏ ఒక్క ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్త, చెదారం తొలగింపజేయాలని, ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు కురియకముందే డీ-సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని సూచించారు. అవకాశం ఉన్నచోట జేసీబీ వంటి యంత్రాలను వినియోగించాలని, వీలుకాని చోట పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలన్నారు. నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఈ.ఈ ఆనంద్ సాగర్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## తండ్రిని చంపిన కొడుకును రిమాండ్

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 27** లింగంపేట్ మండలం అయ్యపల్లి తండాకు చెందిన ప్రకాశ్ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఎల్లారెడ్డి %జ×% రవీందర్ నాయక్ వివరాల ప్రకారం.. తండాకు చెందిన ఫకీరా రెండో వివాహానికి సిద్ధపడగా కుటుంబ సభ్యులు నిరాకరించారు. దీంతో తండ్రి ఫకీరా, కుమారుడు ప్రకాశ్ మధ్య ఘర్షణ జరిగింది. ఈక్రమంలో ప్రకాశ్ గొడ్డలితో తండ్రిని నరికి చంపాడు. ఫకీరా సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



## రాజంపేటలో ఉరుములతో కూడిన భారీ వర్షం

### రైతులకు ప్రజలకు ఎండల నుండి ఉపశమనం

**రాజంపేట మే 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రైతులకు, స్థానిక ప్రజలకు ఈ వర్షం గణనీయమైన ఉపశమనం కలిగించింది. వర్షపు నీటితో పొలాలు తడిసి సస్యశ్యామలంగా మారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వర్షం తదుపరి సాగు కార్యక్రమాలకు ఊతమిస్తుందని, మట్టి తడిగా మారడం వల్ల విత్తనాల సాగు వేగంగా ప్రారంభించగలమని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వడగండ్ల వర్షం కాకపోవడంతో పంటలకు ఎలాంటి నష్టం జరగలేదని, భవిష్యత్తులో ఇంకా మరిన్ని వర్షాలు పడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## శ్రీ కాలభైరవ స్వామి సన్నిధిలో మాజీ మంత్రి

### తన్నీరు హరీష్ రావు ఎమ్మెల్యే

**రామారెడ్డి మే 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసనపల్లి, రామారెడ్డి శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో వైశాఖమాసం చివరి మంగళవారం సందర్భంగా మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే ఆలయ పూజారులు ఈవో ప్రభు హరీష్ రావు కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో , రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన స్వామివారి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం ఐదున్నర గంటలకు ఆలయానికి చేరుకొని, ఆరు గంటలకు పూజ ప్రారంభించి, 45 నిమిషాలలో పూజ ముగించుకుని హైదరాబాద్ కి తిరుగు ప్రయాణమయ్యారు.ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, గాంధారీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యం రావు , గాంధారీ టిఆర్ఎస్ అధ్యక్షులు శివాజీ రావు , ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీష్ గుప్తా , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ , బీసీ నాయకుడు సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

### డివిజన్ స్థాయి విత్తనాల తనిఖీ బృందం ఏ డి ఏ అరుణ హెచ్చరించారు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 27.** మంగళవారము బాన్సువాడ పట్టణంలో పలు విత్తనాలు మరియు ఎరువుల దుకాణదారులను ఏ డి ఏ అరుణ ఆధ్వర్యంలో సీఐ రాకేష్ ఏవో ఎండి మిష్ఠ ఫైజుల్ల లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు దుకాణాలు ఉన్న విత్తనాలు మరియు ఎరువుల నిలువ స్టాక్ రిజిస్టర్లు పిసీలు మరియు స్టాక్ బోర్డులు పరిశీలించడమే కాకుండా ఏ ఏ కంపెనీల ద్వారా వస్తున్నాయని విషయాలను పరిశీలించారు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు రైతులు లైసెన్సుడు డీలర్ల దగ్గరే విత్తనాలు కొనాలి రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు అసలు ధరకే తీసుకోవాలని అలాగే ఎవరైనా అనుమతి లేకుండా అమ్మితే సమాచారం ఇవ్వాలని కోరారు నాసిరకమైన విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని దుకాణదారులకు హెచ్చరించారు.

## పోడు రైతులకు పట్టాలు ఇవ్వండి




### రుణ సౌకర్యాన్ని కల్పించాలి.. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ వంసయ

**కామారెడ్డి ప్రతినిధి, మే 27 (ప్రజా జ్యోతి)** పేద మధ్య తరగతి రైతులకు పట్టాలు ఇవ్వాలని పోడు భూములకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి సాగు చేసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 27-5- 2025 న మాచారెడ్డి ఎమ్మార్వోకు ఎ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో మెమోరండాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మధ్య తరగతి రైతులకు పోడు పట్టాలు అందచేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఇంకా రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఆయన అన్నారు. తక్షణమే నిరుపేద రైతులందరికీ పోడు పట్టాలు ఇచ్చి వారికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యాన్ని కల్పించలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీని పూర్తిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ నాయకులు ఎండి అలీ, పి.క్రిష్టయ్య, భుక్య హీరమన్, సుజాత, లక్ష్మి, షేక్ ఖాసిం, భూక్యా తిర్మల్, రాములు, షేక్ నవాబ్, సే గౌరెమియా తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

## మండల వ్యవసాయ అధికారిని శృతి

**రాజంపేట మే 27 (ప్రజా జ్యోతి)** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడడమే లక్ష్యంగా మండల వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో మంగళవారం రాజంపేట మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శృతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు విత్తన షాపులను పరిశీలించి, డీలర్ల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన ఆమె, విత్తన స్టాక్‌ను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు విక్రయించిన ప్రతి విత్తనానికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, అందులో డీలర్‌తో పాటు రైతు సంతకం ఉండాలని స్పష్టం చేశారు. కల్తీ విత్తనాల విక్రయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల పంటలు నష్టపోకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆమె ఇచ్చిన సూచనలు ఈ విధంగా ఉన్నాయి: లైసెన్స్ ఉన్న దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, నాణ్యత లేని విత్తనాల కొనుగోలుకు దూరంగా ఉండాలి ప్రతి కొనుగోలుకు సంబంధించి బిల్లు తీసుకుని, పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలి ఎవరైనా అడ్వాన్స్ తీసుకుని బిల్లు ఇవ్వకుండా ఉంటే, వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలి రైతులు నిబంధనల మేరకు విత్తనాలు కొనుగోలు చేస్తేనే నష్టాల నుంచి రక్షణ పొందగలరని అధికారులు తెలిపారు.



# 29 నుండి ఇంటర్ మూల్యాంకనం

## జిల్లా ఇంటర్ విద్యా అధికారి



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, మే 27:** ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల. జవాబు పత్రాల మూల్యాంకనం ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్ట్ ల మూల్యాంకనం విధులలో పాల్గొనేందుకు గాను ప్రభుత్వ, ఎయిడెడ్, మోడల్, అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో పని చేస్తున్న ఆయా సబ్జెక్ట్ ల లెక్చరర్ ల ఆర్డర్ కాపీలు కళాశాల లాగిన్ లలో నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని తెలియజేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రిన్సిపాల్ లు మూల్యాంకన విధుల్లో పాల్గొనేందుకు వీలుగా అధ్యాపకులను రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నుండి వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 29వ తేదీన ఉదయం పది గంటలకు నిజామాబాద్ ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఆయా గురుకుల కళాశాల ల ప్రిన్సిపాల్ లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. నాట్ అప్పాయింటెడ్ లిస్టులో ఉన్న అధ్యాపకుల ను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు



# బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**రెంజల్, మే 27(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలం సాటాపుర్ గ్రామంలో గల రైతు వేదిక లో మంగళవారం బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని రెంజల్ మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ కోరారు. తాసిల్దార్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న బక్రీద్ పండుగ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ముస్లిం సోదరులు కలిసిమెలిసి పండుగను ఘనంగా జరుపుకోవాలని స్పష్టం చేశారు. అలాగే ఆవులను చిన్న లాగే దూడలను వదించరాదని రెంజల్ ఎస్సై చంద్రమోహన్ మాట్లాడుతూ పాలిచ్చే ఆవులు, చిన్న జాతి ఆవులను అమ్మకూడదు, కొనుగోలు చేయరాదని కోరారు. కొనుగోలు చేసిన ఆవులకు తప్పనిసరిగా కొనుగోలు రసీదు కలిగి ఉండాలని తెలిపారు. రవాణా చేసే వాహనంలో పరిమితి మించి ఆవులను తరలించరాదని హెచ్చరించారు. బక్రీద్ పండుగ జరుపుకునే సందర్భముగా వ్యర్థ పదార్థాలు ఇతరులకు ఇబ్బంది కలవకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ ఏకార్ పాషా, జూనియర్ పశువైద్య అధికారి గంగరాజు, రెంజల్ మండల గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మహబూబ్ అలీ, కార్యదర్శులు రాజేందర్, సాయిలు, రాఘవేందర్ గౌడ్, అనిల్, సాయిబాబా, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరంపై అవగాహన

**నిజామాబాద్ అర్బన్, ప్రజా జ్యోతి, మే 27:** ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో 6వ రోజు కార్యక్రమం లో భాగంగా రైల్వే స్టేషన్ లో ని ఫలహార శాలలు, ఇతర వాణిజ్య సముదాయలో వ్యాపారస్థుల అవగాహనా నిమిత్తమ్ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్లాస్టిక్ కవర్లు వినియోగం పూర్తిగా నిషేదించటం జరిగిందని అందుకు వ్యతిరేకంగా వ్యవహరించిన దుకాణ యజమానులకు పెద్ద మొత్తములో అపారధ రుసుము చెలించవలసి ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో , స్టేషన్ మేనేజర్ సదా శివుడు, హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్ రైల్వే, టెలీకామ్ ఇంజనీర్ జనార్దన్, రైల్వే రక్షక దళ ఉప ఇన్స్పెక్టర్ హరిబాబు, సిబంది, ఎలక్ట్రికల్ ఇంజనీర్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బాధ్యత

## ఉడుత గంగాధర్ గుప్తా



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 27.** తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరమ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా బాన్సువాడ పట్టణానికి చెందిన ఉడుత గంగాధర్ గుప్తా ను రాష్ట్ర కమిటీ నియమించింది. ఉడుత గంగాధర్ గుప్తా గతంలో ఉద్యమ సమయంలో బాన్సువాడ మండల యువజన అధ్యక్షుడు గా రెండు పర్యాయాలు పని చేసి ఉద్యమాన్ని ఉదృతం చేసి యువతను ముందుకు నడిపినందుకు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా అవకాశం లభించింది. రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ సోమవారం సాయంత్రం గంగాధర్ గుప్తా కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం కోసం, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కన్వీనర్ గా నియామకం అయిన గంగాధర్ గుప్తా మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఇచ్చిన పదవికి న్యాయం చేకూరుస్తానని, ఉద్యమాన్ని ఉధృతం చేసి ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. నాపై ఉంచిన భాద్యత ను సక్రమంగా నిర్వహిస్తానని, నమ్మకంతో నాకి భాద్యతలు ఇచ్చిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకుల కృతజ్ఞతలు తెలిపారు.



# వయో వృద్ధుల సంక్షేమనికి ప్రత్యేక చర్యలు

## పిడి రసూల్ బీ

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజా జ్యోతి, మే 27 :** జిల్లాలో గల వయో వృద్దుల సంక్షేమం, వివిధ అభివృద్ధి పథకాలలో "వయో వృద్దుల సంరక్షణ పోషణ, నిర్వాహణ చట్టం 2007, రూల్స్, 2011 సవరణలు, 2022 అమలుకై 25న అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశామును జరిగింది. ఈ సమావేశములో జిల్లాలో వయో వృద్దులుల సమస్యలపై, వారు ఎదురుకొంటున్న కుటుంబ పోషణ సమస్యలపై చర్చించడమైనది. ఎస్.కే. రసూల్ బీ, జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో పోషణ, నిర్వాహణ చట్టం ననుసరించి స్వీకరించిన 13 దరఖాస్తులలో, 12 మంది వయో వృద్దుల సమస్యలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (%ాదీ%), నిజామాబాద్ ద్వారా పరిష్కరించ బడ్డాయని, ఇప్పటివరకు కార్యాలయము ద్వారా 1558 సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డులను జరీచేయడమైనదని, ఏప్రిల్, 2025 మాసము నాటికి 67312 మంది వృద్దులకు %ణ=ణూ% కార్యాలయము ద్వారా వృద్ధాప్య పించను మంజూరు చేయబడుతుందని, ప్రస్తుతము 2,25,383 మంది వయో వృద్దులు ఓట హక్కు నమోదు చేసుకున్నారి, జిల్లాలో గల వయో వృద్దులకు ఏదైనా సమస్యలు ఎదురైతే జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయమును సంప్రదించిన యెడల సమస్యలు పరిష్కరించుటకు చర్యలు గైకోనబడునటి తెలియజేసినారు. తదుపరి జిల్లా రెవెన్యూ అధికారి, నిజామాబాద్ గారు మాట్లాడుతూ రెవెన్యూ డివిజనల్ స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు విచారణ జరిపి సత్వరమే చర్యలు తీసుకోనబడుచున్నవని తెలియజేసియున్నారు. తదుపరి ఎ.సి.పి, నిజామాబాద్ మాట్లాడుతూ జిల్లాలో వయో వృద్దుల పరిరక్షణకై పోలీసు యంత్రాంగం ఎప్పటి కప్పుడూ చర్యలు చేపడుచున్నారాని జిల్లా యంత్రాంగం ఆదేశాలతో వారి సమస్యలు పరిష్కరించుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేసినారు. ఇందుకు గాను సంబంధిత కార్యాలయ అధికారులకు వయో వృద్దుల సమస్యలపై సత్వరమే తగు చర్యలు తీసుకోనవలసినదిగా అదనపు జిల్లా కలెక్టర్, నిజామాబాద్ గారు ఆదేశాలు జారీసియున్నారు. ఇట్టి సమావేశము నందు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కే. రసూల్ బీ, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి, నిజామాబాద్, ఎ.సి.పి. బస్వారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజ శ్రీ గారు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయము ఆర్మూర్, బోధన్ ప్రతినిధులు, శిశు సంక్షేమ పతక అభివృద్ధి అధికారుణులు, జిల్లా స్థాయి వయోవృద్దుల కమిటీ సభ్యులతో, పోలీసు శాఖ వారితో వివిధ సీనియర్ సిటిజన్ అసోసియేషన్స్, ఫోరమ్స్, ట్రస్టుల, ఫౌండేషన్స్ ల అధ్యక్షులతో మరియు జిల్లాలోగల వృద్ధాశ్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ఎల్లారెడ్డి మే 27 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపిఎస్ సందర్శించారు. ఈనెల 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమై మంగళవారంతో ముగిసింది.ఇంటర్ పరీక్షలు ఎలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని ఆయా పరీక్ష కేంద్రాల డివోలు, సిఎస్ లు తెలిపారు. విద్యార్థులందరూ ఇంటర్ పరీక్షలు భయపడకుండా రాసి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని జిల్లా ఎస్పీ కోరారు. అనంతరం పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు సమీక్షించారు. అక్కడ పోలీస్ బందోబస్తుకు పలు సూచనలు చేశారు.

## ఎల్లారెడ్డికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు



**ఎల్లారెడ్డి మే 27 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి నియోజకవర్గానికి రూ. 200 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అదృష్టమన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం, త్వరలోనే ఈ స్కూల్లో నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు 200 కోట్ల నిధులతో స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యను శక్తివంతమైన మార్గంలో తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్లో సుమారు 2000 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ స్కూల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ తో పాటు పలు రకాల కార్యక్రమాలతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి





## తహశీల్దార్ శ్రీనివాస్ రావు

**నాగిరెడ్డిపేట్, మే23(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ రావు అన్నారు.మంగళవారం మండలంలోని వదలపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు భూమి పూజ చేసి మార్కింగ్ వేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని,ప్రభుత్వం నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని పొందాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం గ్రామలలోని లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అజీమ్,మాల్తుమ్మెద సొసైటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గోపాల్,బాలచందర్ గౌడ్,యాదగిరి, సిద్ధిరాంరెడ్డి మైపాల్ రెడ్డి, వడ్ల దుర్గయ్య, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న ఆర్మీ జవాన్లకు సన్మానం

**ఎల్లారెడ్డి మే- 27(ప్రజా జ్యోతి)** ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనికులు చూపిన తెగువకు దేశమంతా జేజేలు పలుకుతోంది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ కట్టాకింది తండాకు చెందిన ఆర్మీ జవాన్ మాలోత్ రంజిత్, పోసాన్ పల్లి గ్రామానికి చెందిన పోతుగంటి సురేష్ లను బీజేపీ యువ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని ఆయన చూపిన ధైర్యసాహసాలను కొనియాడారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించడంలో దేశం మొత్తం సైన్యానికి మద్దతుగా నిలుస్తుందన్నారు. జమ్ము కాశ్మీర్ లోని జైరెన్ రాజోరి, పుంచ్ సరిహద్దు ప్రాంతాలలో పూర్తిస్థాయిలో ఆర్మీ ఫోర్స్ అందరికీ కమ్యూనికేషన్స్ అందించే విభాగంలో యుద్ధంలో పాలుపంచుకొని దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి కుటుంబములకు దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నటువంటి రంజిత్ సురేష్ కు ప్రతి ఒక్కరు రుణపడి ఉంటామని భవిష్యత్తులో వారు ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని పాకిస్తాన్ లాంటి శత్రు దేశాలకు భారత వైపు చూస్తే ఉగ్రముకాల భరతం పట్టాలని కొనియడారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు రాములు, పరంధాములు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## కారు మబ్బులతో ఆకాశం ఆహ్లాదం..!

**ఎల్లారెడ్డి మే-27(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశంలో కారుమబ్బులు కమ్మాయి. ఒక్కసారిగా నల్లటి కారుమబ్బులతో చీకటి వాతావరణం నెలకొంది. కారుమబ్బులు ఆ ప్రాంతం అంతా చీకటిగా మారింది. తండా వాసులకు చుట్టుపక్కల గ్రామాలకు ఆకాశం ఆహ్లాదనిచ్చింది. కొద్దిపాటి వర్షాలతో ప్రజలకు ఈ దృశ్యం కనువిందు చేసింది. ఈ దృశ్యాన్ని మంగళవారం "ప్రజా జ్యోతి "తన కెమెరాలో బంధించింది.

**ఎల్లారెడ్డి ప్రజా జ్యోతి రిపోర్టర్ సంగ్రామ్ నాయక్**



## సుబ్రహ్మణ్య స్వామి వారి ఉత్సవ విగ్రహం బహుకరణ

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 27.** బాన్సువాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రుద్రాంగి మురళీధర్ గుప్తా తన పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం బాన్సువాడ అయ్యప్పస్వామి వారి ఆలయంలో నెలకొన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి కి ఉత్సవ సుబ్రహ్మణ్య స్వామివారి పంచలోహ విగ్రహాన్ని బాన్సువాడ అయ్యప్ప ఆలస్య మహాపాదయాత్ర గురుస్వామి గురువినాయ్ కుమార్, అయ్యప్ప ఆలయ మాజీ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్ రెడ్డి,మాజీ ఉపాధ్యక్షుడు అశోక్ రావ్ గురుస్వాముల కు బహుకరించారు. దీని విలువ సుమారు 25 వేల రూపాయల వరకు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఆలయం తరపున విగ్రహ దాత మురళీధర్ గుప్తా దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు..



## బాన్సువాడ నియోజక వర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 27.** బాన్సువాడ నియోజకవర్గానికి 200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ స్కూలు మంజూరు పోతంగల్ మండలం పి ఎస్ ఆర్ నగర్ గ్రామం సోంపూర్ శివారులో నిర్మించనున్నారు నియోజక వర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు.

# కష్టజీవుల కలంయోధుడు మునీర్..!

## టీబీ ముక్త్ భారత్ అభియాన్

### లైన్ డిపార్ట్మెంట్ వల్లతో సమావేశం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి మే 27 (ప్రజా జ్యోతి) కలెక్టర్ కార్యాలయం సమావేశంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025 వరకు టీబీ నిర్మూలన చేయాలి అన్నా వుద్దేశం తో జిల్లాలో వున్న వోలునరబులే జనాభా వల్లను ప్రమాదానికి దగ్గరవున్నా ,అనగా చక్కెర వ్యాధి గ్రస్తులు , హెచ్ఐవి ,5 సంవసరాల క్రీతం టీబీ, వ్యాధిగ్రస్తులు ,వారి కుటుంబ సభ్యులు, ధూమపానం చేసేవారు,మందు తాగేవారు, 60సంవస్సారాలపై పడిన వారు, మాల్ న్యూట్రిషనల్, ఇటుక బట్టి, లారీ డ్రైవర్లు, పారిశ్రామిక శాఖ వాళ్లు, రైస్ మిల్లర్, సిమెంట్ కార్మికుల బీడీ కార్మికులు, స్వయం సహాయక సంఘాల వల్లు వీలందరు. కవున ఆయ లైన్ డిపార్ట్మెంట్ వల్లతో సమావేశం ఏర్పటు చేసి ఇ కార్యక్రమం ప్రతి విలేజ్ లో ఇంటింటి సర్వే నిర్వహించి అందులో పాజిటివ్ వచిన్వాళ్లకి ఉచిత చికిత్స ఉచిత మందులు అలాగే పోషకాహార సపోర్ట్ గా నెలకు 500 రూపాయలు ఎవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమం అందరూ విజయవంతం చేయాలని ఆయ డిపార్ట్మెంట్ వల్లతో మీటింగ్యేర్పాటు చేయడాన్ జరిగింది . అలాగే ఈ టీబీ యెవరికైనా రావచు కవునా అందరు తేమడ పరీక్ష నిర్వహించుకోవాలి,మనకి కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బిచ్కుంద ఆసుపత్రుల్లో పరీక్ష కేంద్రం అందుబాటులో ఉంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డా.చంద్రశేఖర్, టీబీ ప్రోగ్రాం అధికారి డా.రాధికరాణి పీఓ ఎన్సీడీ డా.శిరీష, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ విద్యా,

1.పంచాయితీ రాజ్ శాఖ 2.విద్యా అభివృద్ధి, 3.మునిసిపాలిటీ విభాగం, 4.ఐఎంఏ విభాగం

5 కార్మిక అధికారి విభాగం, 6.పారిశ్రామిక విభాగం.

7.డిడబ్ల్యుడి డిపార్ట్మెంట్, 8.ఇందిరాక్రాంతి పథం డిపార్ట్మెంట్

9.ఎన్జిఓలు తదితరులు పాల్గోనడం జరిగింది.

---

జె.జె.సి.పి.బాబూరావు
రీసెర్చ్ స్కాలర్

రామారెడ్డి మే 27 (ప్రజా జ్యోతి) కమ్యూనిస్ట్ స్వాప్నికుడు, కోల్ బెల్ట్ ఉద్యమ నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్, మానవ హక్కుల కార్యకర్త మరియు ప్రత్యేక తెలంగాణ పోరాట యోధుడు ఎం.డి. మునీర్ 1959 డిసెంబర్ 14 నాడు జన్మించారు. పోరాటాల పురిటి గడ్డలో జన్మించిన ఆయన చిన్ననాటి నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకున్నారు. విద్యార్థి దశలో ఆయన ఎ.ఐ.ఎస్.ఎఫ్ లోనూ చేరి అనేకంగా విద్యార్థి సమస్యలపై ఉద్యమించారు. క్రమంగా ఆయన ఎ.ఐ.వై.ఎఫ్ లోనూ చేరి యువజన సమస్యలపై నినదించారు. ఆ క్రమంలోనే ఆయన కమ్యూనిస్టు పార్టీ పోరాటోద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు.

### ఎం.డి. మునీర్ 1979 లో సింగరేణి ప్రాంతంలో...!

జరిగిన పోలీసు కాల్పుల ఘటనలో కార్మికుల వైపు నిలబడ్డారు. 1980 లో మందమర్రిలో జరిగిన భూస్వామి హత్య కేసులో జైలుకి వెళ్ళిన ఆయన అనేక సవాళ్లని అధిగమించి 1985 లో జైలు నుండి అయ్యారు. అనంతరం ఆయన విలేఖరిగా పాత్రికేయ ప్రస్థానాన్ని ఆరంభించారు. ఆయన ప్రత్యేకంగా జర్నలిజం కోర్సులు చదువకున్ననూ అనేక పత్రికలలో జర్నలిస్ట్ గాను తన ప్రస్థానాన్ని కొనసాగించారు.

### ఎం.డి. మునీర్ సింగరేణి కార్మికుడుగా...!

క్లర్క్ ఉద్యోగంలో చేరాడు. కోల్ బెల్ట్ ఏరియా లోని మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని ప్రాంతాలలోని బొగ్గు గని కార్మికులను బానిసలుగా చూసే అధికారులపై ఆయన తిరగబడ్డారు. కార్మికులలో పోరాట చైతన్యాన్ని ఆయన రగిలించారు. 'ఉద్యోగిగా ఉంటూ పత్రికలో పనిచేయరాదు' అనే నిబంధన ఉన్న కారణంగా ఆయన సింగరేణిలో కొనసాగిస్తున్న ఉద్యోగాన్ని సైతం ఎనిమిది సంవత్సరాల ముందుగానే తృణీకరించారు. తత్ఫలితంగా ఆయన తన ప్రవృత్తి అయిన పాత్రికేయ వృత్తిలో చేరారు. ప్రజా సమస్యలపై ఆయన రాజీలేని కథనాలు రాసి అశేష ప్రజానీకం మద్దతు చూరగొన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతాలలో అధికార పార్టీలకు ఊతమిచ్చే పత్రికలు కొనసాగుతున్న ఆ కాలంలోనే ఆయన పేద ప్రజాపక్షం వైపు నిలిచి 'ప్రజా పాత్రికేయుడు'గా వెలుగొందారు.

### పాత్రికేయరంగంలో...!

మేరు శిఖరంగా ఒదిగి ఎదిగిన ఎం.డి. మునీర్ అనేక దినపత్రికలలో సామాజిక, రాజకీయార్థిక అంశాలపై లెక్కించలేని వ్యాసాలను ప్రజాకోణంలో ఆవిష్కరించారు. స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పురుడుపోసుకున్న 'జనంసాక్షి దినపత్రిక'లో మునీర్ వ్యాసం తనదైన విషయ విశ్లేషణలతో ప్రతిరోజూ తప్పకుండా ప్రచురింపబడేది. ఈ రకంగా 'ఎవరూ చేయలేని సాహసంతో పత్రికా రంగంలో ఆయన సరికొత్త చరిత్రను సృష్టించారు' అని సగర్వంగా చెప్పవచ్చు'. ఆయన దాదాపు అనేక పత్రికలలోనూ పాత్రికేయుడిగా నిరుపమాన సేవలు అందించారు. ఎం.డి. మునీర్ నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్ట్ గాను నిబద్ధతతో పనిచేసి పాత్రికేయ రంగంలో తనకంటూ ఎన్నటికీ చెదిరిపోని విశిష్టమైన స్థానాన్ని పదిలపరచుకున్నారు. ఏది ఏమైననూ ఎం.డి. మునీర్ 'మచ్చ లేని ప్రజా పాత్రికేయుడుగా నిలిచి పాత్రికేయ రంగానికి గొప్ప ఖ్యాతిని తీసుకువచ్చారు' అని సగర్వంగా చెప్పవచ్చు.

### ప్రముఖ పౌర హక్కుల యోధుడు...!

కె.బాలగోపాల్ తదితరులతో నిజనిర్ధారణలకు వెళ్ళి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావడంలో ఎం.డి. మునీర్ ప్రముఖంగా ఉద్యమించారు. స్వరాష్ట్ర సాధన కోసం సింగరేణి సకలజనుల సమ్మెకు ఎం.డి. మునీర్ కన్వీనర్ గాను నాయకత్వం వహించి ముందుండి ఉద్యమించారు. మంచిర్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మరియు టి.యూ.డబ్ల్యు.జె యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాను ఎం.డి. మునీర్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. అంతిమంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం మ-ునీర్ అవిశ్రాంతంగా ఉద్యమించారు. ఒక రకంగా 'ప్రశ్నించే తత్వం ఆయనను గొప్ప పోరాటయోధునిగా నిలిపింది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు.

### అనారోగ్యం దరిచేరి తీవ్రంగా...!

బాధిస్తున్ననూ తనను నమ్ముకున్న ప్రజానీకం



కోసం మరియు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎం.డి. మునీర్ ఎక్కడా రాజీ పడకుండా తుది శ్వాస వరకు సమాజ హితమే లక్ష్యంగా భిన్నమైన వృత్తి రూపాలలో ఉద్యమించారు. పత్రికా రచనలో నూతన ఒరవడిని కొనసాగించి అంతిమంగా ఆయన పత్రికా రంగంలో సరికొత్త చరిత్రని సృష్టించారు. నైతికతకు ప్రాధాన్యం ఇచ్చి నీతి - నిజాయితీలకి ప్రతిరూపంగా జీవించి భావి తరాలకు గొప్ప దార్శనికుడుగా నిలిచిన ఎం.డి. మునీర్ ఈ నెల 25 నాడు అర్థాంతరంగా అనారోగ్యంతో మరణించారు. ఆయన మరణం కష్టజీవులకు ముఖ్యంగా కార్మిక మరియు పాత్రికేయ రంగానికి తీరని లోటు. ఏది ఏమైననూ ఆయన ప్రజా హృదయాలలో ఎన్నటికి చెరగని వేగుచుక్కలా వెలుగొందుతూనే ఉంటారు. ఈ సందర్భంగా నేను ఆయనకు 'వినమ్ర నివాళులు' అర్పిస్తున్నాను.



---

# ఏజెన్సీ వాసుల సంక్షేమ సారధి ఎన్టీఆర్...!

మొదటి పేజీ తరువాయి...

చెందుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన మిగతా ఉత్తర్వులపై ఆ ప్రభావం పడటంతో ఆదివాసీలకు లభించే కనీస స్థాయి ఉద్యోగావకాశాలు క్రమంగా చేజారిపోతున్నాయి. ఈ తీర్పువల్ల రాజ్యాంగంలోని గిరిజనులకు రక్షణ కవచమైన ఐదో షెడ్యూలుకు విఘాతం ఏర్పడుతోంది. తెలంగాణలో విడుదలైన జీవో నెం. 317 వల్ల సుమారు 60 శాతం ఉద్యోగ ఖాళీలు ఏజెన్సీ నియమాలకు విరుద్ధంగా గిరిజనేతరులతో నింపబడినవి. ఆదివాసీల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే గిరిజన సమగ్ర అభివృద్ధి సంస్థలు (ఐటిడిఏలు) నామమాత్రంగా మారిపోతున్నాయి. అభివృద్ధి పనులు కూడా కుంటుపడుతున్నాయి.

### 1976లో ఐటీడీఏలు ఏర్పడిన పదేళ్ల తర్వాత..!

ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ప్రభుత్వం తొలిసారిగా ఏజెన్సీ గిరిజనులపై దృష్టి సారించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జైనూరు, సాలెగూడ, గిన్నెదరి ఏజెన్సీ గూడెల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తొలి పర్యాయం ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1986, మే 20న ఆ గ్రామాల్లో పర్యటించారు. ఇ గిరిజన గూడేల్లో నిర్వహించిన 'ప్రజల ముంగిట ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా గోండ్, కొలాం తోటి, పర్దాన్, నాయకపోడు తెగల ఆదివాసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రత్యేకంగా పరిశీలించిన ఎన్టీఆర్ అదేరోజు తిర్యాణి మండలం గిన్నెదరిలో బస చేశారు. గిరిజనులు అధికంగా నివసించే ఆదిలాబాద్ జిల్లాను ఆదర్శజిల్లాగా మార్చడానికి 14 సూత్రాలతో కూడిన విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.1 గిరిజనుడి భూమి గిరిజనుడికే,2. తొలగించిన గిరిజనేత రులకు సంపూర్ణ పునరావాసం,3.1980కి ముందు రిజర్వు ఫారెస్టు ప్రాంతాలలో భుక్తికి ఖాస్తు చేసిన గిరిజనులకు పట్టాలు,4. 1976 తర్వాత వలస వచ్చిన రాష్ట్రేతర లంబాడాలకు గిరిజన సదుపాయాలు రద్దు,5. గిరిజన ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి ఆరు కోట్ల రూపాయలు మంజూరు, 6. చెలిమెల వాగు ప్రాజెక్టుకు రూ. నాలుగు కోట్లు మంజూరు, 7. ప్రతి గిరిజనుడికి కనీస అటవీహక్కులు,8 గిరిజనులే ఉపాధ్యాయులుగా 1000 పాఠశాలలు మంజూరు,9. ఏజెన్సీలో చిన్న ఉద్యోగాలకు గిరిజనులే అర్హులు,10 గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను దళారీల అంతరులు,11. ప్రతి గిరిజనుడికి ఒక కిలో జొన్నలు కేవలం రూ. 1.25కి,12 స్థానిక గిరిజనులకు పదివేల ఇళ్ళు,13. ప్రతి గిరిజనుడికి అందుబాటులో వైద్య సౌకర్యం ,14. గిరిజన ప్రాంతాలలో స్వయంరక్షణ గిరిజనులదే. కాని వీటిని ఆర్డినెన్స్



చేయకపోవడం వల్ల పూర్తిస్థాయిలో అమలు కాలేదు. ఇవి ఉట్నూరు కుమరం భీమ్ కాంప్లెక్స్ లో శిలాఫలకానికే పరిమితమైనవి. ముఖ్యమంత్రి హోదాలో ఆదిలాబాద్ పర్యటించిన ఎన్టీఆర్ గమనించిన అంశాలలో మొదటిది నిరక్షరాస్యత బాగా వెనుకబడ్డ ఏజెన్సీ వాసులకు గిరిజన భాషలోనే వారి పిల్లలకు బోధన చేసేలా రాష్ట్రవ్యాప్తంగా ఒక వెయ్యి గిరిజన విద్యావికాస కేంద్రాలు ((జీవికే) ఏర్పాటు చేశారు. ఆ పాఠశాలను స్థానిక గిరిజనులతోనే ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి ముఖ్యమంత్రి సూచించారు. ఏజెన్సీ లో 10వ తరగతిలోపు చదువుకున్న స్థానికులతో వారి మాతృభాషలో బోధన చేసే విధంగా ఉపాధ్యాయులను భర్తీ చేసే జీవో నెం. 275ను 1986 నవంబరు 5న ప్రభుత్వం జారీ చేసింది. ఇది ఎన్టీఆర్ ప్రభుత్వం గిరిజనుల కోసం విడుదల చేసిన భారీ ఉద్యోగ ఉత్తర్వు 1989 లో పదోతరగతి విద్యార్హతతో గిరిజనులకు తొలిసారిగా స్పెషల్ డీఎస్సీ నిర్వహించిన ఘనత ఎన్టీఆర్ ప్రభుత్వానికి చెందుతుంది. క్రమక్రమంగా విద్యావకాశాలు అందిపుచ్చుకుంటున్న ఆదివాసీలకు ఏజెన్సీ ఏరియాలో కొన్ని ప్రభుత్వశాఖలో ఉద్యోగాలు పొందేందుకు అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రత్యేకంగా చరిత్రలో నిలిచిపోయేలా 19 రకాల ఏజెన్సీ జీవోలను విడుదల చేసింది.

### చరిత్రలో సుస్థిరమైన ఆ జీవోలు ....!

గిరిజన సహకార సంస్థలోని పోస్టుల భర్తీకిగాను జీవోనెం. 215/1986, ఏజెన్సీలో గ్రామసహాయకులకు సంబంధించిన జీవోనెం. 272/1986, వందశాతం టీచర్ ఉద్యోగాలకు సంబంధించిన జీవో నెం. 275/1986బీ రెవెన్యూ సహాయకుల పోస్టులకు జీవోనెం. 46/1986బీ ఎక్సైజ్ కానిస్టేబుల్స్ కు రిజర్వు చేయబడిన జీవోనెం. 48/1986 (50 శాతం)బీ ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది నియామకానికి జీవోనెం. 62/1986, డిప్యూటీ సర్వేయర్లు జీవోనెం. 92/1988బీ బాల్వాడి టీచర్ నియామకానికి జీవోనెం. 183/ 1988బీ జీసిసి, అటవీ శాఖలో డ్రైవర్ల నియామకానికి జీవోనెం. 184/1988బీ అటవీశాఖలోని రెండవ శ్రేణి నుంచి అన్నిఉద్యోగాలకు జీవోనెం: 261/1988బీ ఎఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగాల భర్తీకి జీవోనెం. 267/1988బీ పట్టుసంవర్ధక శాఖలోని ఉద్యోగాలు భర్తీ చేసే జీవోనెం. 268/1988బీ వ్యవసాయ, మత్స్య, సంవర్ధక శాఖలోని ఉద్యోగాలకు జీవో నెం. 64/1988బీ వైద్య, ఆరోగ్యశాఖలోని పారామెడికల్ పోస్టులకు సంబంధించిన జీవోనెం. 69/1988బీ ఏజెన్సీలో అన్నిశాఖల అటెండర్లు జీవో నెం. 50/1987బీ అటవీశాఖలో ఫారెస్టర్స్, ఫారెస్ట్ గార్డ్స్ జీవోనెం. 93/1987: మాతా, శిశు సంరక్షణ శాఖలోని ఉద్యోగాలకు జీవోనెం. 262/1987బీ పోలీసుశాఖలో కానిస్టేబుల్స్ జీవో నెం. 109/1988బీ అటవీశాఖలో ప్లాంటేషన్ అసిస్టెంట్స్, సూపర్వైజర్లు, ఫీల్డ్ మెన్స్ కు జీవోనెం. 76/1990 మొదలైనవి. గిరిజనుల ఉద్యోగ, ఉపాధి మార్గాలకు బాట వేసిన నందమూరి తారక రామారావు అనారోగ్యంతో 1996, జనవరి 18 పరమపదించారు. గతంలో వెలువడిన ఏజెన్సీ ఉత్తర్వులను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తేనే ఏజెన్సీ గిరిజనులు ఆశించిన ఆర్థిక ప్రగతికి చేరుకుంటారు.